# స్వాగతం!

-- డాక్టర్ నెల్లుట్ల నవీన చంద్ర

మంగళ ప్రదం!
మధురాతి మధురం!
మంజుల ధ్వానభరితం!
చివురించే మామిళ్ళు !
కూసే కోయిలలు !
వీచే మలయానిలం !
మా తెలుగు వసంతం!
గడచి పోయింది సర్వధారి!
నీకు జోహారులమ్మా!
వస్తోంది విరోధి!
నీకిదే స్వాగతంబు!
క్రొత్త ఏడాదికి తొలి పలుకు!
క్రొత్త ఆశలకు అంకురం!
క్రొత్త కోరికలకు జననం!
మా తెలుగుతనాని కిదే స్వాగతం!
నిరంతరంగా సాగాలి ఈ ఏరు!
జలపాతాలు లేక పారాలి ఈ ఏరు!
సుడిగుండాలు లేక సాగాలి ఈ ఏరు!
పచ్చ పైరులు ఈ ఏటి గట్టుపై!
లేవు ఎడారులు ఈ ఏటి ఒడ్డుపై!
ప్రభవిస్తుందిశాంతి!
ఓడిపోతుందిహింస!
జయిస్తుందిసత్యమ్!
మంచి తనం మహిమ !
చెడుతనం చేటు!
చాటవోయి తెలుగు వాడా
మన చరిత్రకు అర్ధం ఇవ్వు!
లేని జాతులను సృష్టించడం మాను!
నిలుపుకో ఈ దేశం!

ఫలించు ఈ యజ్ఞం !
తరించు ఈ తపస్సు !
వెలిగించు ఈ కర్మ !
రగిలించు ఈ జ్ఞానం
ఫలించు ఈ యజ్ఞం !
తరించు ఈ తపస్సు !
వెలిగించు ఈ కర్మ !
రగిలించు ఈ జ్ఞానం!
తెలుగు తనం నాయకత్వం లో!
తెలుగు తనం దర్శకత్వం లో!
తెలుగు తనం ఆధ్వర్యం లో!
ఆదర్శాల అంబరాలు చేరుతాం!
భవిష్యత్తు మనదని చాటుతాం!
లేవన్డోయి!
జనులారా!
పట్టన్డోయి!
హారతి!
పోతాం మనం చంద్ర లోకానికి!
కనిపెడతాం పదార్థ రహస్యాలు!
శక్తికి కొత్త అన్వేషణ ఇస్తాం!
దారిద్ర్యం తీసేస్తాం !
ఆకలి నశిస్తుంది!
వాణిజ్యం వర్ధిల్లుతుంది!
విద్య వృద్ధి చెందుతుంది!
అదిగో! అదిగదిగో!
నవో దయం!
అదిగో! అదిగదిగో!
శుభో దయం!